కర్నూలు | నంద్యాల వార్త

24 మార్చి , 2025 సోమవారం పేజీలు 4

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను.. స్వీకరించిన మంత్రి బీసీ

: ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలలి

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార ప్రతినిధి

నేటి సాయంత్రం నుంచి రాత్రి వరకు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడంతో పాటు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో

సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది.

వడగండ్ల వానలతో.. కురిసిన వర్షాలు

ప్యాపిలి మార్చి23ప్రభాతవార్త:

అతివృష్టి, అనావృష్టి కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారు. మండుతున్న ఎండల తాకిడి నుండి శనివారం కురిసిన వర్షాలు ప్రజలకు ఉపశమనం కలిగించగా, వడగండ్ల వానలతో పాటు ఈదురు గాలుల వల్ల రైతులు పంటలను నష్టపోయారు. ప్యాపిలి లో కురిసిన వడగండ్ల వానలతో పాటు ఈదురు గాలులకు మునగ పంటకు నష్టం కలిగిందని రైతు బాల్ రెడ్డి తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. గాలివాన వల్ల నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరారు...

అకాల వర్షం... అందోళనలో రైతులు

కొత్తపల్లె, మార్చి 23, ప్రభాతవార్తః

అకాల వర్షాలతో రైతులు అందోళన చెందుతున్నారు. ఆదివారం గుమ్మడాపురం, ముసలిమడుగు, ఎదురుపాడు, జడ్డువారిపల్లి గ్రామాల్లో ఆధివారం మధ్యాహ్నం కురిసిన జల్లులతో రైతులు అందోళన చెందారు. అరబెట్టిన పొగాకు బేళ్లు, ఉల్లిపంటలపై పట్టలు కప్పుకున్నారు. వర్షసూచనతో రైతులు అందోళన చెందుతున్నారు.

మల్లన్న చెంత.. కన్నడిగుల సంబరాలకు.. సన్నద్ధం..!

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23, ప్రభాతవార్త

శ్రీశైలం మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సన్నద్ధం అవుతున్నట్లు శ్రీశైలందేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు తెలిపారు.ఈక్రమంలోనే ఈ నెల 27నుండి 31వ తేదివరకు జరుగు ఉగాది మహోత్సవాలకు కర్ణాటక,మహరాష్ట్రల నుండి తరలివచ్చే భక్తులకు అనువైన సౌకర్యాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ నేపథ్యంలోనే నల్లమల్ల గుండా కాలిబాటన వచ్చే భక్తులకు వెంకటపురం, నాగలూటి, దామేర్లకుంట,పెద్ద చెరువు, మఠంబావి, బీమునికొలను, కైలాసద్వారం, దారివెంట చలువ పందిళ్లు,మంచినీటి సౌకర్యం, దాతలచే అన్నప్రసాద వితరణ,ఉచిత వైద్యశిబిరాలు,భక్తులకు అనువైన మంచి దర్శన ఏర్పాట్లు,తదితర ఏర్పాట్లను చేసేందుకు గాను ఇప్పటికే తమ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని వివరించారు.ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్ని ఎలాంటి లొపం లెకుండా పరిపూర్ణంగా జరగాలని పూజాదికాలన్ని నిర్దేశించిబడిన సమాయానికంతా ప్రారంబిచడం జరుగుతుందని వివరించారు.క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతరం మంచినీరు,అల్పాహారాన్ని అందజేసే విధంగా సిబ్బంది పనిచేయడం జరుగుతుందని చెప్పారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లు మించి భక్తులు సేద తీరేందుకు ఉగాది మహోత్సవాలలో కూడా పలు చోట్ల చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలను ప్రణాళికను రూపొందించి సాక్షిగణపతి, హరకేశ్వరం, శిఖరేశ్వరం,మరియు కైలాసద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు కూడా ట్యాంకర్ల ద్వార మంచినీటి అందించడం జరుగుతుందని అదే విదంగా క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.భక్తులకు సేవలందించేందుకు కర్ణాటక,మహరాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛందసేవకుల సహకారాన్ని తీసుకొవడం జరుగుతుందని పేర్కన్నారు.శ్రీశైలక్షేత్ర పరిదిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన సహయ సహకారాలను అందించడం జరుగుతుందని చెప్పారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని శ్రీశైలమంతటా పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో తాత్కలిక లైటింగును ఏర్పాటు చేయడం జరుగు

తుందని అన్నారు.లక్షాలాది సంఖ్యాలో భక్తులు వస్తున్న కారణంగా అవసరానికి సరిపడ మేరకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషదాలను అందు బాటులో ఉంచడం జరుగు తుందని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకుగాను కార్యచరణ ప్రణాళిక రూపోందించి ఆ దిశలో చర్యలు తీసుకొవడం జరుగు తుందని పేర్కన్నారు.భక్తులకు సమాచా రాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల కూడా కన్నడబాషలో విస్తృతంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థమై నందిసర్కిల్, కల్యాణకట్ట, పాతళగంగ మెట్లమార్గం, సాక్షిగణపతి, హేమారెడ్డి మల్లమ్మ మందిరం,యజ్ఞవాటిక, దేవస్థానం వైద్యశాల మొదలైన చోట్ల తాత్కలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఉత్సవాలలో భద్రత పరమైన అంశాలపై కర్ణాటక ప్రభుత్వం సకారంతో పోలిస్ బలగాలను ఎక్కువ మంది విధులను నిర్వర్తించేందుకు అవకాశం కల్పించేందుకు సహకారం కొరడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా నంధ్యాల జిల్లా యంత్రాంగం, స్థానిక యంత్రాగం సహకారం,సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని విదాలుగా సహకారం తీసుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు.ఉగాది మహోత్సవాలకు తరలివచ్చే భక్తులందరు శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులవుతూ దేవస్థానంకు సహకరించాలని చెప్పారు.

పేదరోగులకు పిఎం సహాయనిధి ఆర్థికభరోసా

: రూ.12లక్షల ప్రధాని సహాయనిధి నిధులు విడుదల : నంద్యాల ఎంపి

నంద్యాల,మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి

అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేదరోగులకు ప్రధానమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పి స్తుందని, నంద్యాలజిల్లాలో నలుగురు పేద రోగులకు ప్రధానమంత్రి సహాయనిధి నుంచి రూ.12లక్షల నిధులు తన ద్వారా రోగులకు విడుదల అయ్యాయని నంద్యాల ఎంపి డా.బైరెడ్డి శబరి ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నాగలూటి బిసికాలనీకి చెందిన షేక్‌గౌసియా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నదని, నంద్యాల బాలసుబ్బయ్య తోట ప్రాంతానికి చెందిన జి.దేవి, కరిమద్దెల గ్రామానికి చెందిన గిరిరెడ్డిగాయత్రి, సుంకేసుల గ్రామానికి చెందిన చింతమనేని పెద్దసుబ్బయ్యలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నార న్నారు. రోగులు, వారి కుటుంబసభ్యులు తనను సంప్రదించడంతో ఆ కుటుంబాలకు కొంత ఆర్థికసహకారం అందించేందుకు తన ఎంపి లెటర్ ద్వారా ప్రధానమంత్రి సహాయనిధికి పంపడంతో పిఎం కార్యాలయం స్పందించి ఒక్కొక్క బాధితురాలికి రూ. 3లక్షల చొప్పున నలుగురు రోగులకు రూ.12లక్షల నిధులు విడుదల చేసి నేరుగా రోగి బ్యాంకు ఖాతాకు జమచేశామన్నారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జబ్బుతో ఆసుపత్రిలో చేరి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఎంపి బైరెడ్డి శబరిని ఆశ్రయించగా మా ఆసుపత్రి బిల్లులు, ఎంపి లెటర్ తో ప్రధాన మంత్రి కార్యాలయానికి పంపార న్నారు. శబరి చొరవచూపి ఆసుపత్రి బిల్లులను మంజూరు చేయించి మా బ్యాంకు ఖాతాలో జమ చేసి ఎంతో ధైర్యాన్ని ఇచ్చినందుకు రోగులు, కుటుంబీకులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మంత్రి ఫరూక్ సతీమణి మృతిపట్ల సానుభూతి తెలిపిన టిడిపి నేతలు

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ సతీమణి షహనాజ్ అనారోగ్యంతో మృతిచెందడంతో హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి ఆదివారం టిడిపి నేతలు ఫరూక్‌ను పరామర్శించారు. వారిలో శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి, కడప ఎంఎల్ఏ మాధవిరెడ్డి, నంది కొట్కూరు ఎంఎల్ఏ గిత్తజయసూర్య, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసులురెడ్డి, టిడి.జనార్దన రావు, గౌరువెంకటరెడ్డి, మండ్రాశివానందరెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెలరాజశేఖర్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఫరూక్ కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేసి షహనాజ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు.

ఘనంగా శ్రీ మాన్యసుధా మంగళ మహోత్సవం

– పాల్గొన్న వివిధ మఠాల పీఠాధిపతులు

మంత్రాలయం,మార్చి 23,ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ మాన్యసుధా మంగళ మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. రెండురోజుల పాలు ఈ ఉత్సవాలు జరుగుతాయి.మొదటిరోజు ఈ

ఉత్సవాలను పీఠాధిపతి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ ఉత్సవాలలో భాగంగా వివిధ పీఠాధిపతుల సమక్షంలో వేదవ్యాసపూజ,శ్రీ మాన్యసుధా గ్రంధ శోభాయాత్ర చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాఖ్యాతఘోష్టిలో శ్రీ మాన్యసుధా విధ్యార్థులు పాల్గొని గ్రంధాన్ని అనువదించారు.వివిధ మఠాలకు చెందిన పీఠాధిపతుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్ వెంకటేష్‌జోషి,సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి తదితరులు పాల్గొన్నారు.

అయ్యో..! ఎంత దారుణం..!

- వారి ఇంట బోసి నవ్వులు మాగబోయాయి..

- ఇంటి మిద్దెపై నుండి కింద పడి చిన్నారి మృతి..

ఆ దంపతులకు ఇద్దరే కూతుళ్లు..అయినా ఏ ఏమాత్రం నిరాశ చెందలేదు.. ఇద్దరు ఆడపిల్లలైనా వారిని అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు.. కాగా పెద్ద పాప శ్రీదేవికి 4 నాలుగు సంవత్సరాలు.. ఇంట్లో అందరి మధ్య కలయగలుపుతూ చురుకుగా ఉండేది.. దీంతో ఎప్పుడు వారి ఇంట్లో చిరు నవ్వులు విరబూసేవి..అయితే ఈ చిన్నారి నవ్వులు ఎంతో కాలం ఇంట్లో నిలువలేక పోయాయి.. విధి వారి సంతోషానికి అడ్డుకట్ట వేసింది..దారుణం జరిగింది.. వివరాలను పరిశీలిస్తే..

వందగల్లు(కోసిగి), మార్చి 23, ప్రభాతవార్త :

కోసిగి మండలం వందగల్లు గ్రామానికి చెందిన లంక ఆంజినేయులు, నాగలక్ష్మి దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు మాత్రమే కలిగారు...పెద్ద పాపకు శ్రీదేవి అని నామకరణం చేసి అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు.. అక్కడే ప్రభుత్వ పాఠశాలకు తమ తోటి పిల్లలతో పాటు వెళ్తుంది.. అయితే ఆదివారం అందరు ఇంట్లోనే ఉండడంతో ఆ బాలిక శ్రీదేవి ఇంటికి ఉన్న మెట్ల ద్వారా ఇంటి పైకి వెళ్లింది.. ఇంటికి పై భాగంలో ఉండడం ఇంట్లో వారు గమనించలేదు.. దీనికి తోడు మిద్దెపై చుట్టు ఎలాంటి వసరా లేదు.. అయితే తమ కూతురు ఇంట్లోనే ఉండి ఆడుకుంటుందని తల్లిదండ్రులు భావించారు..ఇక తండ్రి పనిమీద బయటకు వెళ్లేందకు ద్విచక్రవాహనాన్ని స్టార్ట్ చేసాడు.. శబ్దం విన్న చిన్నారి శ్రీదేవి పై నుండి తొంగి చూసింది.. అయితే కిందకి రావాలనే ప్రయత్నంలో ఇంటిపై నుండి కిందికిపడింది.. దీంతో తలకుబలమైన రక్తగాయాలు అయ్యాయి.. దీనిని చూసిన తండ్రి ఆంజినేయులు తన బిడ్డ కోసం కంగారు పడి వెంటనే.. కిందపడిన బాలికను తీసుకుని హుటా హుటిన కోసిగి ఆసుపత్రికి తీసుకెళ్లాడు.. అక్కడికి వెళ్లిన తరువాత వైద్యులు చిన్నారికి చికిత్స చేసేందుకు ప్రయత్ని ంచగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.. దీంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన న్నంటాయి.. తమ కూతురు కళ్లేదుటే మృతి చెంద డంవారు జీర్ణించకోలేక పోయారు.. అనంతరం గ్రామానికి తీసుకెళ్లడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకున్నాయి.

ఉపాధి కూలీల.. ఆకలి కేకలు..!

- పది వారాలుగా అందని వేతనాలు

- కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బందులు పడుతున్న కూలీలు

- ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్న ఉపాధి కూలీలు

వారంతా రెక్కాడితేగానీ పూట గడవని కూలీలు. కరువు కారణంగా చేసేందుకు పనులు లేక ఉపాధి పథకం కిందనైనా పనులు చేసి పొట్ట నింపుకుందామని వస్తే తీరా పనులు చేసిన తర్వాత వేతనాలు సకాలంలో మంజూరుకాని పరిస్థితి. చేసిన పనులకు బిల్లులన్నీ పది వారాలకు పైగా పెండింగ్‌లో ఉండిపోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలల తరబడి వేతనాలు రాకపోతే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే..

హాలహర్వి, మార్చి22, ప్రభాతవార్త;

ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి, దేవనకొండ, ఆలూరు, హొళగుంద, ఆస్పరి, చిప్పగిరి మండలాల్లో దాదాపు 35 వేలకు పైగా జాబ్‌కార్డులు ఉన్నాయి. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు 35 వేలకు పైగా జాబ్ కార్డులు ఉన్నాయి. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రోజూ పది వేల మంది వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారు. దాదాపు పది వారాలకు సంబంధించిన ఉపాధి వేతనాలు అందలేదని కూలీలు వాపోతున్నారు. నెలల తరబడి వేతనాలు రాకపోతే ఎలా అని కూలీలు ప్రశ్నిస్తున్నారు. పెండింగ్ వేతనాలకు సంబంధించిన బిల్లులను ఉపాధి హామీ సిబ్బంది బిల్లులు మంజూరు ప్రతిపాదనలు పంపించిన కూలీల ఖాతాల్లో డబ్బులు జమకాలేదు. ఉపాధి కూలీల వేతనాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. పది వారాలుగా వేతనాలు అందకపోవడంతో కొంతమంది కూలీలు ఉపాధి పనులకు వెళ్లకుండా ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. మరి కొంతమంది కూలీలు రేపుమాపు అంటూ అధికారుల మాటలు విని అలాగే ఉపాధి పనులకు వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకుని వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్న వ్యవసాయ కూలీలు

ఉన్న ఊళ్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులకు వెళితే సకాలంలో వేతనాలు రావని కొంతమంది వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు పనుల కోసం వలసలు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల లూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ శ్రీదేవి అనే మహిళ తోటి కూలీలతో పచ్చారపల్లి గ్రామానికి మిరప పంటను కోసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు బావురం ఎల్ఎల్‌సీ కాలువలో పడి ప్రాణాలు కోల్పోయింది. గత రెండు రోజుల క్రితం ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఆటోలో వేరే ప్రాంతానికి వ్యవసాయ పనుల కోసం వెళ్తుండగా ఆటో బోల్తా పడి పది మంది వ్యవసాయ కూలీలు గాయపడ్డారు. ఉపాధి వేతనాలు సకాలంలో అందక ఉన్న ఊళ్లో ఉపాధి లేక పొట్టకూటి కోసం వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లి వ్యవసాయ కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారు.

పది వారాలైనా వేతనాలు రాకుంటే ఎలా బతకాలి

– శివప్ప, ఉపాధి కూలీ, హాలహర్వి గ్రామం

వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాధి పనులకు వెళ్తున్నాను.పది వారాలు అయినా డబ్బులు రాలేదు. అధికారులు రేపుమాపు అంటున్నారు. వేతనాలు రాకపోతే ఎన్ని రోజులు ఎదురుచూడాలి. అందుకే ఉపాధి పనులకు వెళ్లడం లేదు.

వేరే ప్రాంతానికి కూలీ పనులకు వెళ్తున్నాం

– పీరా, ఉపాధి కూలీ, చింతకుంట గ్రామం

అధికారుల మాటలు విని ఉపాధి పనులకు వెళ్లిపోతే కూలీలు రావడం లేదు. రెండు నెలలైనా డబ్బులు రాకపోతే కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలి. అందుకే ఉపాధి పనులకు వెళ్లకుండా వేరే ప్రాంతాలకు కూలీ పనులకు వెళ్తున్నాం.

ఉపాధి హామీ పనుల బిల్లులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం

– చక్రవర్తి, ఏపీఓ, హాలహర్వి

పది వారాలకు సంబంధించిన ఉపాధి వేతనాలు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. బిల్లుల మంజూరుకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించాం. త్వరలో కూలీల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయి. జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ ఉపాధి పనులకు వెళ్లాలి. ఉపాధి హామీ వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం.

నంద్యాల జిల్లాలో.. అన్నిచోట్ల కార్డన్‌సెర్చ్ ఆపరేషన్

– రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు

– సరైన ధృవపత్రాలు లేని సుమారు 51మోటారుసైకిళ్లు, 6ఆటోలు స్వాధీనం

– 9క్వార్టర్ బాటిళ్లు, 10లీటర్ల నాటుసారా సీజ్

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార ప్రతినిధి

నంద్యాల జిల్లా ఎస్‌పి ఆదిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు నేర నివారణ శాంతి భద్రతల పరిరక్షణమే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని పోలీससబ్‌డివిజన్‌లలోని నంద్యాల టూటౌన్, బనగానపల్లె, సంజామల, ఆళ్లగడ్డ టౌన్, ముచ్చుమర్రి తదితర పోలీస్‌స్టేషన్లపరిధిలో ఏకకాలంలో కాటన్‌సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాను నేరరహిత జిల్లాగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు అధికారరుల ఆధ్వర్యంలో క్యూఆర్‌టి టీం సిబ్బంది, స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి ఆదివారం తెల్లవారుఝామున కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా అనుమానితులు, రౌడీషీటర్లు, నేరచరితగల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని సుమారు 51మోటారుసైకిళ్లు, 6ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. 9 క్వార్టర్‌బాటిళ్లు, పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. పోలీసు అధికారులు కార్డెన్ సెర్చ్‌చేసిన గ్రామాల్లో గ్రామప్రజలతో సమావేశం ఏర్పాటుచేసి ప్రస్తుత నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్పాలడితే కఠినచర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.ఈకార్డెన్‌సెర్చ్ ఆపరేషన్‌లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. ఈ విధంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేయడం వల్ల పట్టణాల్లో గ్రామాల్లో ఎలాంటి నేరాలు జరుగకుండ ఉంటాయని, నేరాలు చేసిన వారిని పోలీసులు ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరని ప్రజలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

'ఉల్లాస'ం లేని అభ్యసన పరీక్షలు..

- తూతూ మంత్రంగా జరిగిన పరీక్షలు..
- గ్రామాల్లో డ్వాక్రా మహిళలు అభ్యసన తరగతులు చెప్పలేదనే ఆరోపణలు..
- నీరు గారుతున్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం..

కోసిగి, మార్చి 23, ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు నిరక్షరాస్యత అడ్డంకి కాకూడదనే ఉద్దేశ్యంతో 'ఉల్లాస్' పేరుతో చదవడం, రాయడం నేర్పించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేసింది..పొదుపు మహిళలు పాఠశాలల్లో వంట ఏజేన్సీ నిర్వాహకులు, ఆయాలు, అంగన్‌వాడీ కేంద్రాలలోపనిచేస్తున్న ఆయాలకు రాత్రి పూట రెండు గంటల పాటు అభ్యసనా తరగతులు నిర్వహించేలా డ్వాక్రా శాఖకు అప్పగించారు..గత డిసెంబరు నెల24వ తేది నుండి తొలి విడతగా తరగతులను ప్రారంభించారు..అప్పటి నుండి మార్చి నెల 23 వరకు తరగతులు జరిగి అందులో నేర్చుకున్న అభ్యసనపాఠాలను మార్చి 24వ తేది ఆదివారం పరీక్షలు రాశారు..ఈ పరీక్షలను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ నేతృత్వంలో పరీక్షలను నిర్వహించేందుకు పలు పాఠశాలల్లో ఏర్పాట్లు చేసారు..అయితే మూడు నెలల పాటు రాత్రి పూట జరిగిన అభ్యసన తరగతుల్లో ఏమి నేర్చుకున్నారో అనేది ఈ పరీక్షల ద్వారా తెలుస్తుంది.. కాగా ఆదివారం కోసిగి మండలంలో జరిగిన ఉల్లాస్ అభ్యసన పరీక్షలు మాత్రం తూతూ మంత్రంగానే జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'ఉల్లాఎస్' అనే బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేసింది.. అయితే కర్నూలు జిల్లాలో ఈ ఉల్లాస్ కార్యక్రమం నీరుగారి పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.. ముఖ్యంగా ఏగ్రామంలో కూడా అభ్యసననా తరగతులు సక్రమంగా నిర్వహించలేన్నట్లు

తెలుస్తోంది..జిల్లాలో ప్రతి మండలంలో 1000 మందిని గుర్తించి వారికి రాత్రిసమయంలో అభ్యసన తరగతులను నిర్వహించేలా ఏర్పాట్లు చేసారు..గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎక్కువ మంది మహిళలు, స్వయం సహాయకసంఘాల్లోని సభ్యులే వీరికి బోధించేందుకు ప్రతి 10 మందికి ఒకరు చొప్పున సంఘంలో విద్యావంతులైన ఒక స్వచ్ఛంద శిక్షకురాలిని నియమించారు..వీరు రోజు రెండు గంటల పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో గానీ, కమ్యూనిటి భవనం గానీ, ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో గానీ ఎక్కడో ఒక చోటఅభ్యసనా తరగతులను నిర్వహించాలి..ఇక పోతే సంబందింత అధికారులు కూడా ఉల్లాస్ శిక్షణ తరగతులను పర్యవేక్షించడంలో అలసత్వంప్రదర్శించి, అక్కడక్కడా పర్యవేక్షించినట్లు ఫోటోలను తీసుకుని వెళ్లినట్లు ఆరోపణలు వినిపించాయి..ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు డ్వాక్రా మహిళలుముందుకు రాలేదని, చదువుకునేందుకు పాఠ్యాపుస్తకంను కూడా అందించలేనట్లు అభ్యసకులు తెలుపుతున్నారు..మరి ఇలా అభ్యసనా తరగతులు జరిగితే తాము ఎలా పరీక్షలు రాయాలో తెలియలేదని పరీక్షలు రాసే మహిళలు తెలిపారు.. అందుకే తమకు పరీక్షలు రాసే ఉల్లాసం అసలు లేదని,పొదుపు గ్రూపులో ఉండడంతో పరీక్షలకు హాజరు కాకపోతే పొదుపు లోన్‌లు రావని భావించి పరీక్షలకు వచ్చినట్లు పలువురు మహిళలు తెలుపుతున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పాఠ్య పుస్తకాలను, అబ్యాసకుల హాజరు పట్టీకలను ముద్రించి పంపితే వాటిని పూర్తి స్థాయిలో పంపిణీచేయలేనట్లు తెలుస్తోంది.. ఇప్పటికైనా ప్రభుత్వం సరైన అధికారులను నియమించి ఉల్లాస్ అబాసుపాలు కాకుండా ఉల్లాసంతో చదువు చెప్పే విధంగాచర్యలు తీసుకుంటేనే తప్ప ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావని విద్యవేత్తలు అభిప్రాయ పడుతున్నారు..

ఆలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొలగవెల్లి ప్రవీణ్ ఏకగ్రీవం

- నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన ప్రవీణ్‌ను సన్మానించిన న్యాయవాదులు

ఆలూరు రూరల్, మార్చి23, ప్రభాతవార్త: ఆలూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా రెండవసారి మొలగవెల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాజేష్ నాయుడు తెలిపారు. ఆదివారం జరిగిన నామినేషన్ ఉపసంహరణలో అధ్యక్ష పదవికి నామినేషన్ వేయగా సీనియర్ న్యాయవాది వాయుత్తమరావు నామినేషన్‌ను ఉపసంహరించుకో

వడంతో ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ప్రసాద్, కార్యదర్శిగా షాకీర్ బాషా, కోశాధికారిగా చాంద్ బాషాలను కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు లక్ష్మికాంత్, షేషావలి, మేకల వీరేష్, రవి, విజయ్‌భాస్కర్, మొలగవెల్లి మాజీ సర్పంచ్ రంగస్వామి, టీడీపీ నాయకులు శీనప్ప, కురువ హనుమంతప్పలు వారిని అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పై దృష్టిసారిస్తానన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నంద్యాల లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం

- లయన్స్ గవర్నర్ మాఘం గౌతమ్

నంద్యాల టెక్కె, 23 మార్చి, ప్రభాతవార్త: నంద్యాల లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయమని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ మాఘం గౌతమ్ పేర్కొన్నారు. జిల్లా గవర్నర్ నంద్యాల

పర్యటన సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ మాజీ ఛైర్మెన్ డాక్టర్ జి.రవికృష్ణ పర్యవేక్షణలో లయన్స్‌క్లబ్ సభ్యుల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా రూ.3లక్షలు విలువ చేసే సామాగ్రిని గవర్నర్ పంపిణీ చేశారు. నంద్యాల పట్టణం బాలాజీ కళ్యాణ మండపంలో ఉపాధి కోసం మహిళలకు తోపుడుబండ్లు, కుట్టుమిషన్లు, బధిరులకు వినికిడి యంత్రాలు, ఉపకార వేతనాలు అందజేశారు. అలాగే దివ్యాంగులకు నెలవారీ మందులు, వృద్ధాశ్రమంలోని వృద్ధుల కోసం నిత్యావసర వస్తువులు, అంధ విద్యార్థులకు కాస్మెటిక్ కిట్లు, బియ్యం, 40మంది దివ్యాంగ కుటుంబాలకు ఉగాది, రంజాన్ సరుకుల కిట్లను, హెచ్ఐవీ బాలలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో ఏవీఆర్ ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, ఎంపీవీ.రమణయ్య, డాక్టర్ గెలివి సహదేవుడు, ఆంజనేయులు గుప్తా, మౌని చంద్ర, రొడ్డా సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పొదుపు మహిళలకు పరీక్షలు

- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన వయోజన విద్యాశాఖ సూపర్‌వైజర్

దేవనకొండ, మార్చి23, ప్రభాతవార్త; ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉల్లాస్ నవ భారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్ ద్వారా పొదుపు మహిళలకు అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఎన్ఐఎఎస్ పరీక్షలు నిర్వహించినట్లు

వయోజన విద్యాశాఖ సూపర్‌వైజర్ వెంకటరమణయ్య తెలిపారు. మొత్త మండలంలోని 45 గ్రామ సంఘాల పరిధిలో 3200 మంది అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించామన్నారు. పొదుపు మహిళలు అక్షరజ్ఞానాన్ని పొందాలన్నారు. ప్రతిఒక్కరికీ చదువు అవసరమని, చదువుతోనే విజ్ఞానం అలవడుతుందన్నారు. మండలంలోని ఈదులదేవరబండ, పి.కోటకొండ, కప్పట్రాళ్లలో జరిగిన పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈయన వెంట మండల ఇన్‌చార్జి ఏపీఎం నరసన్న, సీసీలు మస్తాన్, ముద్దరంగడు, ప్రభాకర్, సోమన్న తదితరులు ఉన్నారు.

ప్రశాంతముగా ముగిసిన యుయల్‌యల్ఎయస్ పరీక్షలు

కోవెలకుంట్ల, మార్చి 23,ప్రభాతవార్త

నిరక్షరాశ్యులకు అక్షర జ్ఞానము నేర్పడానికి స్వచ్ఛందముగా యుయల్‌యల్ఎయస్ పరీక్షలకు వాటంరీలు హాజరై పరీక్షలు వ్రాశారని వెలుగు ఎపియం చంద్రశేఖరు చెప్పారు. రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కొందరు మహిళలను పరీక్షలు వ్రాయింది. అందులో బాగంగ కోవెలకుంట్లలో వివిద సెంటర్లలో మహిళలు పరీక్షలకు హాజరై పరీక్షలు వ్రాశారని

చెప్పారు. వీరంత త్వరలోనే వారికి కేటాయించిన సెంటర్ల యందు నిరక్షరాశ్యులకు విద్యను నేర్పిస్తారని అయన చెప్పారు.

భగత్‌సింగ్ ఆశయాలను సాధిద్దాం : పీడీఎస్‌యూ

నంద్యాల టెక్కె, 23 మార్చి, ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ ఆశయాలను సాధించేందుకు పీడీఎస్‌యూ నిరంతరం కృషి చేస్తుందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండీ.రఫీ తెలిపారు. నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ

వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండు సమీపంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ చిరుప్రాయంలోనే బ్రిటీష్ వారిని గడగడలాడించి దేశ స్వాతంత్ర్యం ప్రాణాలర్పించిన విప్లవ వీరులని కొనియాడారు. బ్రిటీష్ సామాజ్యవాదులు నాడు ప్రవేశపెట్టిన మోకాలే విద్యావిధానమే నేటికి కొనసాగుతుందని విద్య సామాజిక అవసరాలకు కాకుండా కార్పొరేట్ కాషాయ శక్తుల అవసరాలకు అనుగుణంగా విద్యారంగాన్ని మోదీ ప్రభుత్వం మారుస్తోందని విమర్శించారు. ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా మార్చి 23 నుండి 30వరకు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభను నిర్వహించేందుకు రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందని రఫీ తెలిపారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్, నాయకులు సుభాన్, హరి, నాయక్, కిరణ్, వినయ్, బాలాజీ, ధను తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

ఆత్మకూరు,మార్చి23,ప్రభాతవార్త:

భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రణదీర్, నాయకులు స్వాములు, ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్, సాయిలు అన్నారు. ఆదివారం వసతి గృహం నందు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్య కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు. స్వాతంత్ర్యం కోసం పార్లమెంట్‌పై పొగబాంబులతో దాడి చేసి బ్రిటిష్ వారిని భయపెట్టాడన్నారు. భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రామ్‌నాయక్, వీరన్న, కిరణ్, దిలీప్, ప్రశాంత్, బాలాజి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కారించాలి

ఆలూరు,మార్చి 23,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కారించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రెండవ రోజు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కాలనీలలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా నాయకులు రాధాకృష్ణ, పి.హానుమంతు, నారాయణస్వామి మాట్లాడుతు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయిన ఇంకా ఈటి సమస్యతో కాలనీలో 15 రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడడం సిగ్గుచేటన్నారు. వాధులలో విధ్యుత్ స్థంభాలు, వీధిలైట్లు, పారిశుద్యం సరిగా లేవని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పంధించి వెంటనే సమస్యలు పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఆలూరు ప్రాంతీయయ కమిటీ నాయకులు మైనా కృష్ణ, ఈరన్న, పరమేష్ గౌడ్,అంజి తదితరులు పాల్గొన్నారు.

26న మున్సిపాల్టి కార్యాలయం వద్ద ధర్నా

నందికొట్కూరు,మార్చి 23,ప్రభాతవార్త: స్తానిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, టి.గోపాలక్రిష్ణ పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పట్టణంలో దాదాపు 50 వేల మంది జనాభా,29 వార్డులు ఉన్నాయని, గత వైసిపి ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వం ప్రజలపైన పన్నులు వేయడం తప్ప అభివృద్ధి పైన దృష్టి సారించడం లేదని వారు ఆరోపించారు. జగనన్న కాలనీ, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్, శేషశయనారెడ్డి,వాల్మీకినగర్, కుమ్మరిపేట, సి.ఎస్ఐ.పాలెం తదితర కాలనీలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, అన్ని కాలనీలలో కనీస మౌళిక వసతులు కూడ లేవని కావున ఇప్పటికైన పాలకులు, అధికారులు సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ధర్నా ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చి పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉస్మాన్‌బాష, మధు,డి.గోకారి, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు

యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

-ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

పాములపాడు (రూరల్), మార్చి 23, ప్రభాతవార్తః బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి 24 సంవత్సరాలకే ఉరికంభం ఎక్కిన భగత్‌సింగ్ భారతదేశ యువతకు స్ఫూర్తి అని సిపిఎం మండల కార్యదర్శి రామన్న, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌లు అన్నారు. ఆదివారం సిసిఎం పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ మార్క్సిస్ట్ అవగాహనతో భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కార్మిక, ఉద్యోగ, రైతుకూలీలు పరిపాలన చేసే రాజ్యాంగం ఉండాలని సోషలిజం వచ్చినప్పుడు మాత్రమే భారతీయులకు నిజమైన స్వాతంత్ర్యం వస్తుందని నమ్మిన వ్యక్తి భగత్‌సింగ్ అన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కొరకు 24 సంవత్సరాలకే నవ్వుతూ ఉరికంభం ఎక్కిన వ్యక్తి అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగ ఫలాలు అందరికి సమానంగా అందాలంటే యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మురుజావలి, మాలమహానాడు రాయలసీమ అధ్యక్షుడు అంకన్న, మల్లిఖార్జునలు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ కులగణన చేపట్టాలి -జాతీయ బీసీ సంక్షేమ నాయకులు

కర్నూలు హాస్పిటల్, మార్చి 23, ప్రభాతవార్తః చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కులగణన చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ నాయకులు కోరారు. జాతీయ బీసీ

సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు లాయర్ మురళిమోహన్ అధ్యక్షతన కర్నూలు జిల్లా జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమం సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్‌లు హాజరయ్యారు. జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటుతున్న బీసీలు బిచ్చగాళ్లుగానే ఉన్నారు కానీ వారి హక్కులను పాలక పార్టీలు కాలరాస్తున్నాయని ఆయన అవేదన వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉందని బీసీలకు పార్టీ పదవుల్లో, నామినేట్ పదవుల్లో ఎమ్మెల్సీలు కేటాయించి న్యాయం చేయాలని, టిడిపి ప్రభుత్వంలో బీసీలకు భద్రత కల్పిస్తు బీసీల రక్షణ చట్టం అమలు చేయాలని అలాగే బీసీలకు బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలని, బీసీలకు అంతో ఇంతో న్యాయం జరుగుతుందంటే అది తెలుగుదేశం ప్రభుత్వంలోనే అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విలేఖరి మద్దిలేటి, ప్రచార కార్యదర్శి వేంపెంట రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రయాదవ్, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బెస్త గ్యాస్ శ్రీనివాసులు, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శకుంతల, ప్రధాన కార్యదర్శి భారతి, గొర్రెలపెంపకం దార్ల చైర్మన్ కురువ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల సేవలు మరువలేనివి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్‌కుమార్

దేవనకొండ, మార్చి23, ప్రభాతవార్త; స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ యువ కిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల ఆశయాలను కొనసాగిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్‌కుమార్ పేర్కొన్నరు. ఆదివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి వేడుకలను తహసీల్దార్ కార్యాలయ ఆవరనలో ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. భారతీయులకు సంపూర్ణ స్వేచ్ఛావాయువులు కావాలని, దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న ఆనాడు బ్రిటీష్ పాలకులు స్పందించలేదన్నారు. జలియన్ వాలాబాగ్ దురాగతాన్ని రోజూ తలుచుకుంటూ భారతీయుల రక్తంతో తడిచిన మట్టిని తీసుకెళ్లి, రోజూ స్మరించుకుంటూ, బ్రిటీషర్ల భారతం పట్టాలని భగత్‌సింగ్ వారి సహచర బృందం బ్రిటీష్ పార్లమెంటుపై బాంబుల దాడులు కురిపించిందన్నారు. ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. చివరికి ఉరి కొయ్యలను ముద్దాడి భగత్‌సింగ్ అమరుడయ్యాడన్నారు. వారి సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ మండలాధ్యక్ష కార్యదర్శులు మధు, భాస్కర్, కోశాధికారి సురేంద్ర, నాయకులు భరత్, అశోక్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు చేయించుకోని ఆరోగ్యంగా ఉండాలి

ఆరోగ్యమే మహాభాగ్యం - ప్రముఖ న్యాయవాది గోవిందరెడ్డి

ఆత్మకూరు,మార్చి23,ప్రభాతవార్త: ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రముఖ న్యాయవాది మాజీ ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ చైర్మన్ గోవింద రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్పోర్ట్స్‌క్లబ్ కార్యా

లయం నందు శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా బృందం ఆధ్వర్యంలో కర్నూలు శ్రీ చక్ర హాస్పటల్ వైద్యులు నిర్వహించిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు. గుండెకి సంబందించి ఈసిజి, 2డి, ఈకో పరీక్షలు, కంటికి సంబందించిన పరీక్షలు, ఎముకల వ్యాది పలు సమస్యలకు 300మందికి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య శ్రీ ద్వారా శ్రీ చక్ర హాస్పటల్ వారుసేవలు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. హాస్పట్ చైర్మన్ విజయకుమార్‌రెడ్డిని అభినందించారు. గుండె వ్యాది నిపుణులు ఆంజనేయులు మాట్లాడుతూ షూగర్, బీపి, వ్యాది గ్రస్తులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గుండె పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా, టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరి కృష్ణయాదవ్, మాజీ ఎంపిటిసి మోమిన్ ముస్తాఫ, సలహదారులు మోమిన్ మునీర్‌బాష, టిడిపి మైనార్టీ కార్యదర్శి నాగూర్‌ఖాన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెన్న శ్రీదర్‌రెడ్డి, షాహిద్‌ఖాన్, బైరాపురం మహెబుబ్‌బాష, వైద్యులు రమణమ్మ, వంశీ కృష్ణ, మేనేజర్ రాజేష్, ధర్మేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవు

-ఇఓ తెహరాహుస్సేన్

చాగలమర్రి, మార్చి 23,ప్రభాతవార్త : చాగలమర్రి పట్టణంలో దుకాణదారులు ప్లాస్టిక్ వాడకం చేస్తే చర్యలు తప్పవని మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెహరాహుస్సేన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించామన్నారు. ప్లాస్టిక్ రహితపట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఏప్రిల్ 1నుంచి ప్లాస్టిక్ వాడకం జరిగినట్లయితే జరిమానాలు విధించబడతాయన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కాలుష్యం పెరిగిపోయిందన్నారు. ప్రజలు ప్లాస్టిక్‌ను వాడి మురుగునీటి కాలువలో వేయడం వల్ల ఆ నీరు ఎక్కడికి వెళ్లకపోవడంతో అక్కడి ప్రజలు రోగాలబారిన పడే అవకాశముందన్నారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు చాగలమర్రి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.

మతోన్మాద వ్యతిరేక పోరాటమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి

- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కె భాస్కర్

కర్నూలు విద్య, మార్చి 23, ప్రభాతవార్తః మతోన్మాద వ్యతిరేక పోరాటమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కె భాస్కర్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు

విప్లవ కిశోరులు భగత్‌సింగ్ రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని ఆదివారం సిల్వర్‌జూబ్లి గ్రౌండ్ నందు పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణకుమార్ మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు సాగిస్తామన్నారు. అతిచిన్న వయసులో వారు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన రియల్ హీరోలని కొనియాడారు. యువత భవిష్యత్తు కోసం నాడు స్వాతంత్ర్య ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహానీయుల చరిత్ర కలిగిన దేశం మనది అలాంటి దేశంలో ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తు యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి ప్రభుత్వం పన్నుతోందన్నారు. రాజ్‌గురు, సుఖ్‌దేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను యువకులను చైతన్యపరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోడీకి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చర

వైసీపీ కండువా మారుస్తున్న జూటూరు మారయ్య..!?

: జూటూరు మారయ్య దారి ఎటువైపు ? : ఎందుకోసం పార్టీ కండువా మారుస్తున్నారు...? ఎవరికోసం,, ఏమిటి లక్ష్యం...?

చిప్పగిరి, మార్చి, 23, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లోని అత్యధిక జనాభా కలిగిన చిప్పగిరి మండలం ప్రస్తుత వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గా పనిచేస్తున్న డేగులపాడు జూటూరు మారయ్య వైసిపి పార్టీని వీడుతున్నట్లు సమాచారం, ఆయన దారి ఎటువైపు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నాడు ఏ పార్టీలోకి వెళ్తున్నాడు ఎవరికోసం ఎందుకోసం ఏమిటి లక్ష్యం అన్న ఊహాగానాలు ఆలూరు నియోజకవర్గం రాజకీయ పార్టీల్లో చర్చ మొదలయ్యింది. వారం రోజుల్లో ప్రకటిస్తానంటున్న మారయ్య వైయస్సార్సీపీలో మండల కన్వీనర్ గా రెండు దశాబ్దాలుగా కీలకపాత్ర పోషించిన మారయ్య పార్టీ వీడడానికి కారణమేమి ? తన వెంట ఆరు మండలాల కార్యకర్తలు నాయకులు ఉన్నారని వారు నా కుటుంబ సభ్యుల్లు అని వారి ఎల్లప్పుడూ నా వెంటే

వస్తారని , మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్ లోన గెలుపుకు కీలక పాత్ర పోషించిన మొట్టమొదటి వ్యక్తి డేగులపాడు జూటూరు మారయ్య. అలాంటి వ్యక్తి పార్టీ వినడానికి కారణం ఏమిటి అని ఆలూరు నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం గెలుపునకు 15 సంవత్సరాలు కీలకపాత్ర పోషించి, ప్రస్తుత పరిస్థితుల్లో ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి గెలుపుకు అహర్నిశలు కృషిచేసి అన్ని మండలాల్లో కలియతిరిగి విరుపాక్షిని వైసిపి ఎమ్మెల్యేగా గెలిపించుకుని జగన్మోహన్ రెడ్డి వద్ద పార్టీ శ్రేణుల వద్ద ఒక ప్రత్యేకతను గుర్తింపు పొందాడు. ఈ నేపథ్యంలో గత రెండు మూడు మాసాల నుండి ఎమ్మెల్యే విరుపాక్షి కి వైసీపీ మండల కన్వీనర్ డేగులపాడు జూటూరు మారయ్య దూరంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుత ఆలూరు రాజకీయ పరిస్థితుల లో భాగంగా ఉన్నట్లుండి డేగులపాడు జూటూరు మారయ్య పార్టీ మారుతాడు టిడిపి లో చేరుతాడు అన్న చర్చ ఆలూరు నియోజకవర్గంలో మొదలైంది. డేగులపాడు అంటే నియోజకవర్గంలో ఒక గుర్తింపు డేగులపాడు ఎక్కడ ఉంటే మద్దతు అక్కడ అసెంబ్లీ అభ్యర్థులే కాక ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీలు గెలుపొందిన స్థానాలు ఉన్నాయి. డేగులపాడు జూటూరు కుటుంబానికి ఏ పార్టీ వచ్చిన వారికి పదవులు కేటాయించి క్రియాశీలక రాజకీయాల్లో డేగులపాడు గ్రామాన్ని భాగస్వామ్యం చేస్తూ నాయకులు అప్పటినుండి ఇప్పటివరకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో డేగులపాడు మారయ్య పార్టీ మారడానికి గల లక్ష్యం ఏమిటి ఎవరికోసం ఎందుకోసం అన్నది ప్రశ్న గా మిగిలింది. స్థానిక సంస్థల ఎన్నికలు తొందరలో వస్తుండడంతో చిప్పగిరి మండలం తో పాటు కొన్ని మండలాలను తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవాలు కైవసం చేసుకునే పనిలో నేతలను ఆకట్టుకునే ప్రయత్నంలో నిమగ్నమైనట్లు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎంపీపీ డేగులపాడు జూటూరు హేమలత ఉండగా టిడిపి అధికార పార్టీలో కూడా ఎంపీపీ గా డేగులపాడు జూటూరు హేమలతను తిరిగి కొనసాగిస్తారని పార్టీలో మారయ్యకు క్రియాశీలక హోదాను కూడా కల్పిస్తారని గొప్ప చర్చ జరుగుతుంది. అయితే వైసిపి పార్టీ ఇలాంటి పట్టు ఉన్న వ్యక్తుని నిలబెట్టుకుంటుందా, వదులుకుంటుందా, ఇవన్నీ తెలియాలంటే పాఠకులు వేచి చూడక తప్పదు.

భూమిపుత్ర ఫర్టిలైజర్ కు ఉత్తమ అవార్డు

చిప్పగిరి మండల రైతులు హర్షం

చిప్పగిరి, మార్చి,23, ప్రభాతవార్త : మండల కేంద్రం చిప్పగిరికి చెందిన భూమిపుత్ర ఫర్టిలైజర్కు ఉత్తమ అవార్డు లభించింది. ఆదివారం బెంగళూరులోనే రామ్ దేవ్ గ్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ యజమాని గోవిందరాజులు, రైతు శేఖర్ ను శాలవాళ్లతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎండి దేవేంద్ర, సీఈవో చిన్న నాగన్న, మేనేజర్ రామాంజనేయులు, ఆర్ఎం రఘు తలారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో (ఏపీ, తెలంగాణ) కలిపి చిప్పగిరి భూమిపుత్ర ఫర్టిలైజర్ కు ఉత్తమ అవార్డుకు ఎంపికైందన్నారు. శేఖర్ అనే రైతు ఎకరాకు 20 కింటాలు దిగుబడి సాధించినట్లు, దీంతో తమ శాఖ దీనిని గుర్తించి ఉత్తమ ఫర్టిలైజర్ షాపుగా ఎంపిక చేసినట్లు వారు వివరించారు. మారుమూల మండల కేంద్రంకు చెందిన తమ ఫర్టిలైజర్ షాప్ ఉత్తమ అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని యజమాని, చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు హర్ష వ్యక్తం చేశారు.

నెరనికి లింగేశ్వర స్వామికి పట్టణ దేవర నేలపూజ

హోళగుంద మార్చి,23, ప్రభాతవార్త : మండల పరిధిలోని నేరణికి గ్రామం లో శ్రీ నేరణికిలింగేశ్వర స్వామి పట్టద దేవర నేలపూజ సందర్భంగా గ్రామం లో శ్రీ నేరణికిలింగేశ్వర శ్రీ బీరలింగేశ్వర శ్రీ హుల్తీలింగేశ్వర శ్రీ కరమాంచప్పస్వామి బీరప్పదోళ్లు తో ఊరేగింపు చేసి గ్రామ ప్రజలు నేల పూజ ఘనంగా చేశారు. గ్రామ ప్రజలు దేవుళ్లను బండారార్చన కుంకుమార్చన మహా మంగళహారతి ఆకు పూజ ఇతర విశిష్ట పూజలు చేపట్టి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు దేవుళ్ళ ఆశీర్వాదంతో తమ పంటలు సమృద్ధిగా పండి వర్షాలు బాగాపడి రైతులు క్రమ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పూజారులు ఆశీర్వదించారు.

బెట్టింగ్ యాప్‌లతో జీవితాలు నాశనం

– మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు

మంత్రాలయం,మార్చి 23,ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో యువత ఆర్థికంగా నష్టపోయి అప్పులపాలవుతా రన్నారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే 112,100,9121101153 నంబర్‌లకు సమాచారాన్ని అందించాలన్నారు. బెట్టింగ్ యాప్‌లు మొదటగా సరాదాగా వాడతారని తరువాత అదే వ్యసనంగా మారుతుందపన్నారు. యువత ఆర్థికంగా నష్టపోవడం ద్వారా మానసిక ఒత్తిడి, నిరాశ, ఆఖరికి ఆత్మహత్యా ప్రయత్నాలకు పాల్పడతారన్నారు. ఎవరైనా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. కావున యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికి వెళ్ళకుండా తమ విలువైన సమయాన్ని వినియోగించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షించారు.

బోయ శాంతని చైర్ పర్సన్ గా కొనసాగించాలి.

ఆదోని మార్చి 23 ప్రభాతవార్త. బీసీ సామాజిక వర్గానికి చెందిన వాల్మీకి బోయ ఆడపడుచు బోయ ఏడాది పాటు మునిసిపల్ చైర్ పర్సన్ గా కొనసాగించాలని ఏపీ వి బి ఎస్ సంఘం ఆదోని డివిజన్ అధ్యక్షులు ఫర్టిలైజర్ వీరేష్, కౌన్సిలర్ సురేష్, వాల్మీకి సీనియర్ నాయకులు రామ్ భీం నాయుడు రాజు, చంద్ర, రామాంజనేయ, కొండయ్య, నాగరాజు, శివరాములు, మహదేవ, పవన్, లక్ష్మన్న పలువురు సంఘీభావం తెలిపారు. ఆమె వైసీపీ పార్టీలో ఉన్నప్పటికీ ఆమెపై వ్యతిరేకతను క్రియేట్ చేసి మరో వ్యక్తిని నియమించాలని కోవడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. వాల్మీకి బోయల ఓట్లను దండుకొని వైసిపి పార్టీ అధిక కౌన్సిలర్ సీట్లను గెలుచుకున్న విషయాన్ని వారు గమనించాలన్నారు. బోయ శాంతను మునిసిపల్ చైర్ పర్సన్ నుంచి దింపడంలో కక్షపూరితమైన రాజకీయాలు తప్ప సమాజానికి సేవ చేయాలన్న దృక్పథం కనిపించడం లేదన్నారు. ఏదేమైనప్పటికీ భవిష్యత్తులో రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మునిసిపల్ చైర్ పర్సన్ గా కొనసాగించాల్సిందే అంటూ డిమాండ్ చేశారు. ఎటువంటి అంగ ఆర్భాటం లేకుండా సామాన్య ప్రజలతో సమానంగా మమేకమై ప్రజల్లో తిరిగే నాయకురాలు, మచ్చలేని నాయకురాలుగా బోయ శాంతపు ఆదోని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్న వైసిపి పార్టీ నాయకులు ఎందుకు చైర్పర్సన్ కుర్చీ పట్ల పావులు కదుపుతున్నారని ప్రశ్నించారు. కుట్రపూరితమైన రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ఇకనైనా నిర్ణయాన్ని మార్చుకోవాల్సిందని విజ్ఞప్తి చేశారు

ప్రజా సేవలో మేము సైతం అంటున్న. గుడిసె అది కృష్ణమ్మ సేవా సమితి టీమ్.

ఆదోని మార్చి 23 ప్రభాతవార్త : ఆదోని పట్టణమందు ఎమ్మిగనూరు సర్కిల్ నందు ఆదివారం ఉదయం ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశాల మేరకు గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ మరియు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి చేతులు మీదుగా ఆదోని పట్టణ ఎమ్మిగనూరు సర్కిల్ నందు ఆదోని పట్టణ ప్రజల కొరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ ప్రజల కోసమే మా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు రాబోయే రోజులలో కూడా ప్రజల అవసరాల దృష్టిపెట్టుకొని ప్రజలకు నిరంతరం గుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆదోని తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డెమన్ గోపాల్ కపటి మాజీ సర్పంచ్ మాధవ మండగిరి మురళి ఆదోని పట్టణం ముస్లిమ్స్ మైనార్టీ నాయకుడు సాదిక్ వలి భరత్ కుమార్ వీరేష్ విజయ్ తుకారాం చిరంజీవి మాంత్రికి వెంకటేష్ ప్రసాద్ యాదవ్ బైచిగేరి అశోక్ కుమార్ శివకుమార్ మొదలగు టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

నందికొట్కూరు టౌన్,మార్చి 23,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీసాయిబాబా కళ్యాణ మండపంలో ప్రకృతి వ్యవసాయంపై జరుగుతున్న శిక్షణా తరగతులు ఆదివారం మొగిసాయి. గత మూడు రోజులుగా రైతులకు మరియు యువతకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సంధర్భంగా ఉత్తమ ప్రకృతి వ్యవసాయ రైతులను ఘనంగా సన్మానం చేసి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓఎల్ లింగన్నగౌడ్, కర్నూలు జిల్లా ఎన్ఎఫ్‌సి కో-ఆర్డినేటర్ సాయి, వివిఎస్ఎల్‌పి బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ జి,యం.రవిచందర్, పి.ఎం.రమాదేవి, సిండికెట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి. కల్పన సంస్థ మరియు ఉపాధి కల్పనా సంస్థ అధిపతులు, వివిధ జిల్లాల నుండి 92 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులతోనే అభివృద్ధి సాధ్యం

వెల్దుర్తి మార్చి 23 ప్రభాతవార్త : ఉన్నత చదువులతోనే అభివృద్ధి సాధ్యమని అందుకే విద్యాలయాల కోసం తమ వంతుగా కృషి చేస్తూ వస్తున్నామని వెల్దుర్తి గ్రామ పెద్దలు బొమ్మన నరేంద్ర నాథ్ రెడ్డి , బొమ్మన దశరథరామ రెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఏబీఎమ్ పాఠశాలకు వారు ఉచితంగా స్థలాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏబీఎమ్ చర్చిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చదువుకునే నమ్ముకోవాలని కష్టపడి చదువుకుంటే సాధించలేనిది లేదని వారికి తెలిపారు పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

దేశంలో ఐదేళ్లపాటు ఉల్లాస్ కార్యక్రమం

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి కేంద్రప్రభుత్వం నెప్ 2020లో భాగంగా 2022-2023 నుంచి 2026-2027 వరకు దేశవ్యాప్తంగా ఐదేళ్లపాటు అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ ఫార్ ఆల్ ఇన్ సొసైటీ(ఉల్లాస్) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో మన రాష్ట్రానికి రూ.8,54,47,700 బడ్జెట్‌తో 26 జిల్లాలో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. మన జిల్లాలో 28 మండలాల్లో మొదటి విడతగా స్వయంసహాయకసంఘాలు(ఎస్‌హెచ్‌జి)లో ఉన్న 26,785 మందిని నిరక్షరాస్యులుగా గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చుటకు ఈ పథకం నిర్వహించబడుతున్నది. ఇందుకు గ్రామస్థాయిలో 2,677 కేంద్రాలను ఏర్పాటుచేసి 2,677 స్వచ్ఛంద బోధకులను ఏర్పాటుచేశారు. ఉల్లాస్ ప్రొగ్రాం నిర్వహణకు జిల్లాకు రూ.11,81,476కేటాయించారు. ఉల్లాస్ పథకంలో ముఖ్యంగా అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, క్రియాత్మ అక్షరాస్యతలను స్వయంసహాయక సంఘ గ్రూపులో వున్న నిరక్షరాస్యులకు నేర్పించుటకు తమ వంతు సహాయసహకారాలను అందిస్తూ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎస్‌హెచ్‌జిలకు సూచించారు. నవంబరు 2024 నుంచి ఈకార్యక్రమం ప్రారంభించబడింది. 15సంవత్సరాలు, అంతకంటె ఎక్కువ వయసు ఉన్న చదువురాని వయోజనులను, వారి రోజువారీ పనుల్లో ఉపయోగపడేలా చదవడం, రాయడం, లెక్కలు చేసుకోవడం నేర్పించడమే ఉల్లాస్ ఉద్దేశం. ఎంతపురోగతి సాధించారో అంచనావేయడానికి ప్రభుత్వం ప్లానా పరీక్షను ఈనెల 23న నిర్వహించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తిస్తూ జాతీయసార్వత్రిక విద్యాసంస్థ ధృవపత్రాలను అందజేస్తారు. ఈ పరీక్ష లబ్ధిదారులకు అందుబాటులో వారి గ్రామాల్లోని పాఠశాలలో, అంగన్‌వాడీకేంద్రాలు, లబ్ధిదారులకు అనువైన ప్రదేశంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్లానా పరీక్షా కేంద్రాన్ని ఉపసంచాలకులు కె.చంద్రశేఖరరెడ్డి, పర్యవేక్షకులు ఎస్.శ్రీనివాసులు సందర్శించారు. ఇందులో వాలంటీర్ టీచర్లు, ఇన్విజిలేటర్లు, విఓఏలు పాల్గొన్నారు.

ఎస్సీవర్గీకరణ అసెంబ్లి అమొదంపై హర్షం

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23,ప్రభాతవార్త

ఎస్సి వర్గీకరణ స్ఫూర్తిదాత, ఎస్సి మరియు ఎస్సి ఉపకులాల ఆత్మ బందువు, వర్గీకరణ సాదకుడు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ చేసిన అలుపెరుగని సదీర్ఘ పోరాటంతోనే రెండు తెలుగు రాష్ట్రలో ఎస్సి వర్గీకరణ బిల్లు అసేంబ్లిలో ఏకగ్రీవంగా అమొదించబడిందని రాయలసీమ జిల్లాల మాదిగ జర్నిలిస్టుఫోరం అధ్యక్షులు డి.అచ్చయ్య హర్షం వ్యక్తం చేసారు. బారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్‌ను సూర్తిదాయకంగా తీసుకోని వర్గీకరణ అంశంపై మంద కృష్ణమాదిగ పోరాటం చేయడం జరిగిందని వ్యాక్యనించారు. వర్గీకరణ సాదన ఉధ్యమంలో ఎంతో మంది తమ ప్రాణాలను సైతం త్యాగం చేసారని గుర్తుచేసారు. వారి ఆత్మబలిదానమే నేడు ఎస్సి వర్గీకరణకు మూలం అన్నారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ రెండు తెలుగు రాష్ట్రల ముఖ్యమంత్రులు నారాచంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిలు అసేంబ్లి సాక్షిగా అమొద ముద్రవేయడం హర్షించదగ్గ విషయం అని చెప్పారు. ఎస్సి వర్గీకరణ అమలుపై ఎస్సి మరియు ఎస్సి ఉపకులాలకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడిపరిచారు. ఎస్సి వర్గీకరణ ఉధ్యమం అనేది ఒక చారిత్రాత్మక ఉధ్యమం అని గుర్తుచేసారు. పద్మశ్రీ మందకృష్ణమాదిగకు ప్రత్యేక దన్యవాదములు తెలియపరచడం జరిగింది.

డీలర్లకు శిక్షణ..

ఆదోని రూరల్ మార్చి 23 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం కర్నూలు విభాగం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు సబ్ డివిజన్ లోని విత్తన, ఎరువులు మరియు పురుగుమందుల డీలర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రవీణ్ విశిష్ట అతిథిగా కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్ .వరలక్ష్మి మరియు ఆదోని సబ్ డివిజన్ ఎ డి ఎ బలవర్ధి రాజు , మండల వ్యవసాయధికారి సి అశోక్ కుమార్ రెడ్డి మరియు జిల్లా సెక్రెటరీ దస్తగిరి రెడ్డి. ట్రెజరర్ రామకృష్ణ , మరియు ఏపీ సీడ్ పెస్టిసైడ్ అండ్ ఫర్టిలైజర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అశోక నంద రెడ్డి , ఆదోని ప్రెసిడెంట్ ఎర్రి స్వామి మరియు వ్యవసాయ అధికారులు, పాల్గొన్నారు. ఏ డి ఏ డి ఆర్ సి , కర్నూల్ వెంకటేశ్వర్లు డీలర్స్ అందరికీ రసాయనిక ఎరువులు, పురుమందులు, విత్తన చట్టాలకు సంబంధించిన విషయాలు మరియు వారు తీసుకోవలసిన జాగ్రత్తలను, నిర్వహించాల్సిన రికార్డులు మరియు బిల్లులకు స్టాక్ బుక్కులకు సంబంధించినటువంటి విషయాలను తెలియజేయడం మరియు విత్తనములు, ఎరువులు, పురుగు మందుల లైసెన్సులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం కర్నూలు విభాగము నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైనదని రైతులకు విశిష్ట సేవలందించడానికి డీలర్లకు ఎన్నో మంచి విషయాలు తెలియజేశారని డీలర్లు తెలపడం అయినది. ఈ బృహత్ కార్యక్రమం కర్నూలు జిల్లా లోనే మొట్ట మొదటగా ప్రారంభించటం గురించి జిల్లా వ్యవసాయ అధికారి పి ఎల్ వరలక్ష్మి మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కొనియాడారు మరియు డీలర్లకు అనేక రకాలైన సూచనలు అందించారు.



25వ తేదీన వేలం పాటలు

హోళగుంద మార్చి 23 ప్రభాతవార్త : మండల కేంద్రమైన హోళగుంద లోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన వారపుసంత మార్కెట్ బస్టాండు కమేళా సృజన స్రవంతి వేలంపాటలో నిర్వహిస్తున్నామన్నారు ఈ వేలంపాటలో పాల్గొన్నవారు వారపు సొంత మార్కెట్ కి ఒక లక్ష రూపాయలు బస్టాండు ఒక లక్ష రూపాయలు కమెలాకి 10000 సృజల స్రవంతి వాటర్ ప్లాంట్ కి 50,000 డిపాజిట్ చెల్లించి పాల్గొవాలని వారు సూచించారు

భగత్‌సింగ్ ఆశయాలను నెరవేరుద్దాం

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త

దేశస్వాతంత్ర్యం కోసం చిరుప్రాయంలో ప్రాణాలొదిలిన భగత్‌సింగ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండు సమీపంలోని పిడిఎస్‌యు కార్యాలయంలో ఆదివారం సర్దార్‌భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా పిడిఎస్‌యు నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎండి.రఫీ మాట్లాడుతూ బ్రిటిషర్లను గడగడలాడించిన వ్యక్తి సర్దార్‌భగత్‌సింగ్ అని కొనియాడారు. స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని బ్రిటిష్ పార్లమెంటు మీద మందు గుండుబాంబు విసిరి నిరసన తెలిపిన వ్యక్తి భగత్‌సింగ్ అన్నారు. 22ఏళ్ల వయసులో దేశం కోసం ఉరికంబాన్ని ఎక్కిన విప్లవ వీర కిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. ఎందరో వీరులు దేశం కోసం త్యాగాలు చేయగా వారిలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవవ్‌లు అగ్రగణ్యులన్నారు. 1931 మార్చి 23న బ్రిటిషర్లు ముగ్గురిని ఉరితీశారన్నారు. బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యావిధానం నేటికి కొనసాగుతున్నదన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. దేశప్రధాని మోడీ ఇచ్చిన హామీలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు విడుదల చేస్తామని చెప్పి మాట మార్చారన్నారు. మోడీ ప్రభుత్వ విద్య కాషాయికరణ బ్రాహ్మణీయ పాసిస్తు విధానాలను ప్రతిఘటించాలని నిరసిస్తూ మార్చి 23 నుంచి 30వరకు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభ నిర్వహించాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గం నిర్వహించినట్లు ఎస్ఎం.రఫీ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌షాహీద్, నంద్యాల పట్టణ నాయకులు సుభాన్, హరి, నాయక్, కిరణ , వినయ్, బాలాజీ ధను, తదితరులు పాల్గొన్నారు.

భగల్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

ఆస్పరి,మార్చి 23,ప్రభాతవార్త: భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులనుయువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మసాలరవి, సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. దివారం స్తానిక కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఎస్సీ బాలుర హాస్టల్‌లో వేరువేరుగా భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94వ వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు చిన్న వయస్సులోనే భగత్ సింగ్ రాజ్ గురు సఖదేవులు దేశం కోసం ఉరి కంభం ఎక్కి ప్రాణ త్యాగం చేశారన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ళ వయస్సులోనే ప్రాణ త్యాగం చేసి యువతకు ఆదర్శమయ్యారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శిలు నవీన్ తరుణ్, వీరేష్, హేమంత్, రాము, మంజునాథ్, కార్తీక్, నజీర్, ఏఐటియుసి నాయకులు అనుమంతు, నల్లన్న, గోపాల్, శేఖర్, పులి, రవి, రంగస్వామి, మహానంది, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం

– పేదలకోసమే కార్పొరేట్ స్థాయి ఉచితవైద్యశిబిరం

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త : పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో ఆదివారం నిర్వహించిన 54వ మెగా వైద్యశిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలుకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీగురురాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డా.పి.దస్తగిరిరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచితవైద్య శిబిరాన్ని గురురాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డిషేక్షావలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవచేస్తున్న డా.పెద్దిరెడ్డిదస్తగిరిరెడ్డి సేవలు అభినందనీయమన్నారు. ఆయనకు తన తండ్రి ఇచ్చిన 10 ఎకరాల స్థలాన్ని పేద ప్రజల సంక్షేమ కోసం వినియోగిస్తున్నారన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్యశిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్యశిబిరంతో పాటు ఉచితంగా మందులు అంద

అకాల వర్షం.. అపార నష్టం..!

- తడిచి ముద్ద అయిన మిర్చి, పొగాకు - కన్నీరుమున్నీరైన రైతులు..
- 500ఎకరాల్లో నేలరాలిన పండు మిర్చి - రైతులను ప్రభుత్వం అదుకోవాలి

నంద్యాల, మార్చి 2,ప్రభాతవార్త ప్రతినిధి :
నంద్యాల జిల్లాలో శనివారం సాయంత్రం 6గంటల నుండి సుమారు గంట పాటు యద్దేశ్చగా కురిసిన బారీ కుండ పోత వడగండ్ల వర్షానికి జిల్లాలోని మిర్చి, పొగాకు మొక్క జొన్న రబీ వరి పంటకు అపార నష్టం కలిగించింది. రైతులు రబీలో సాగు చేసిన వరి,మొక్క జొన్న మిర్చి పంటలకు అపార నష్టము కలిగింది.జిల్లాలో దాదాపు లక్ష ఎకరాలో మిర్చిపంటను సాగు చేశారు. అయితే ఈ పంట ప్రస్తుతము కోత దశలోఉంది అయితే కొన్ని గ్రామాల్లో రెండు కోతలు కోసి ఉండగా మరికొన్ని గ్రామాల్లో మొదటి కోత కూడా కోయలని పరిస్థితి నాటినప్పటి నుండి చంటి పిల్లవాడిని పోషించిన విదముగా మిర్చిన కాపాడుకున్నారు. కొందరు భూములను కౌలుకు తీసుకుని పంట సాగు చేశారు ఎకరాల దాదాపు 40వేలనుండి 50వేల వరకు కౌలు చెల్లించి మరి పంటను సాగు చేశారు ముఖ్యంగా కోవెలకుంట్ల సబ్ డివిజన్‌లోకౌలు చాలా అదికము అయిన కూడద కౌలు రైతులు మిర్చిని సాగు చేశారు. అలాగే వరి పంట యస్‌ఆర్‌బిసి, కెసి కుందూ కింద రైతులు రబీలో సాగు చేశారు ప్రస్తుతము కోత దశలో ఉన్న సమయం ఇలాంటి తరురుణంలో గాలి వాన, వడగండ్లతో కూడిన వర్షం కురువడముతో రైతుల కన్నీటి పర్వం అయ్యారు.నంద్యాల జిల్లాలో లక్షల ఎకరాల్లో వరి మిర్చిఇ పంటనుసాగు చేశారు. అయితే శనివారము కురిసిన వడగండ్ల వాన రైతులను నట్టేట ముంచింది. కల్లాలో అరబెట్టిన మిర్చి మొత్తంతడిచి ముద్ద అయింది కొన్ని గ్రామాల్లో వర్షం పాలు అయ్యాయి. కుండ పోతగా కురిసిన వర్షానికి నీటి పాలు అయింది పంటను కాపాడుకునేందుకు రైతులు నానా అగచాట్లు పడ్డారు కాని ప్రయోజనం లేక పోయింది. రాళ్లతో కొట్టిన విదంగా వడగండ్లు పడుతుందడటం పంటను కాపాడుకోవాలా లేక ప్రాణాలు కాపాడుకోవాలో అర్థము కాక రైతులు పడ్డ బాదలు వర్ణణాతీతం.నంద్యాల జిల్లాలో దొర్నిపాడు, గోస్పాడు, ఉయ్యాలవాడ, సంజామల మండలాల్లో ఉరుములతో కూడిన వర్షము కురువడముతో మొత్తం పంట నేలరాలాయి. కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు గ్రామంలో 600 ఎకరాల్లో మిర్చి పంటనపు సాగు చేయగా శనివారము వడగండ్ల వర్షానికి 270 ఎకరాల్లో మిర్చి పంట మొత్తం నేలరాలింది. లక్షలు పెటుబడి పెట్టి పంట సాగు చేస్తే కేవలము ఒక గంటల వ్యవదిలో పంట మొత్తం నేలరాలింది. దానితో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు ప్రభుత్వం రైతులను అదుకోవాలని కోరుతున్నారు.

ఆదోనిలో ఎంఆర్ఐ స్కాన్‌ను.. ప్రారంభించిన ఎమ్మెల్యే

- ఆరోగ్యమే మహాభాగ్యం : ఎమ్మెల్యే పార్థసారథి
- వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆదోనిలీగల్, మార్చి23, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీలోని 3వ రోడ్డులో ఉన్న ఆర్బిట్ డయోగ్నాస్టిక్ సెంటర్‌లో ఎంఆర్ఐ స్కాన్ మిషన్‌ను ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆదివారం ప్రారంభించారు. ఆర్బిట్ సంస్థ మేనేజర్ యు.సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవుని శరీరంలో ఎముకలకు సంబంధించిన తప్పా, మిగిలిన అన్న భాగముల సమస్యలన్నీ ఎంఆర్ఐ మిషన్‌లోనే క్షుణ్ణంగా బహిర్గతమవు తాయన్నారు. ఆదోనిలోనే మొట్ట మొదటిసారిగా ఈ ఎంఆర్ఐ స్కాన్ మిషన్ రావడం హర్షణీయమన్నారు. గతంలో ఈ ఎంఆర్ఐ స్కాన్ పరీక్షల కోసం కర్నూలు, బళ్లారి ప్రాంతాలకు ప్రజలు వెళ్లే వారన్నారు. మన ఆదోనిలోనే ఇలాంటి సౌకర్యం రావడం పేద ప్రజలకు ఓ వరమన్నారు. డివిజన్ ప్రాంతంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సి ఎల్‌చైర్మనన్‌బోయ శాంత,ప్రపముఖ పారిశ్రామికవేత్త ఎ.సి.శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్‌లు వినయ్, నూకూర్, మధుసూదన్, మంజుల, ఆర్బిట్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రీలిఫ్ పండ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి బీసీ

నంద్యాల, మార్చి 2,ప్రభాతవార్తప్రతినిధి
36 మంది లబ్ధిదారులకు రూ. 34 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రిగౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కింద ధరఖాస్తు చేసుకున్న 36 మందికి దాదాపు రూ. 34 లక్షలు మంత్రి చేతులు మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి... సందర్భంగా ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రత్యేకంగా అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. దీంతో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు..

రోడ్డు ప్రమాదము వ్యక్తి మృతి

కోవెలకుంట్ల, మార్చి 23,ప్రభాతవార్త
కోవెలకుంట్ల పట్టణ శివారులోని పేరా బిల్డింగ్ వద్ద రోడ్డు ప్రమాము జరుగగాఈ ప్రమాదము వ్యక్తి మృతి చెందిన సంఘటన అదివారము రాత్రి 2గంటల సమమయంలోచోటు చేసు కుంది. సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన దానియేలు(45) అనే వ్యక్తి అళ్లగడ్డకు వెళ్లి తిరిగి కానాలగ్రామానికి సూ కటీపై వెల్లుతుండగా కోవెలకుంట్ల మండలం పేరా బిల్డింగు వద్ద లారీ డీ కొట్టడముతో దానియోలు అక్కడిక్కడే మృతి చెందాడు అతని వద్ద ఉన్న అదారు కార్డును గుర్తించి కానాల గ్రామానికి చెందిన వ్యక్తిగా కేసు నమోదు చేసుకుని దర్యాస్తు చేస్తున్నారు.

నేడు నగరపాలకలో ప్రజా ఆర్జీల స్వీకరణ

కర్నూలు మున్సిపల్, మార్చి 23, ప్రభాతవార్తః
నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైన స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

అర్బన్ హెల్త్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

: శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులకు మందుల పంపిణీ
: రాత్రి పగలు విధి నిర్వహణలో సచివాలయ ఆరోగ్య సిబ్బంది

ఆత్మకూరు మార్చి 24 ప్రభాతవార్త :
ఉగాది పండుగను పురస్కరించుకునేందుకు శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్తున్న కన్నడికుల భక్తాదులకు ఆదివారం పట్టణంలోని కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై ఆత్మకూరు అర్బన్ హెల్త్ కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ సాజిదా ఫిరోజ్ డాక్టర్ జుబేర్ ఆదేశాలతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరం ద్వారా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్తున్న భక్తాదులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు విధి నిర్వహణలో ఆలసత్వం నిర్వహించకుండా భక్తులకు కావాల్సిన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో సుదూర ప్రాంతాల నుంచి పాదయాత్రగా వెళ్తున్న భక్తాదులకు జ్వరం దగ్గు జలుబు కీళ్ల నొప్పులు మరియు ఇతర వ్యాధి లక్షణాలకు ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నారు వేసవికాలంలో అధిక వేడిమి ఉష్ణోగ్రతలని దృష్టిలో ఉంచుకొని చల్లటి వాతావరణం ఉన్న సమయంలో కన్నడికులు పాదయాత్రగా తరలి వెళ్లలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చూసి ఇస్తున్నారు వైద్య శిబిరాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందిస్తూ కన్నడ భక్తులకు మెరుగైన వైద్య సేవలు రాత్రి పగలు తేడా లేకుండా షిఫ్టులవారీగా డ్యూటీలో నిర్వహిస్తున్నారు అర్బన్ హెల్త్ కేంద్రం నుంచి మందులు పంపిణీ చేసి ప్రజల ఆరోగ్య జాగ్రత్తలు కాపాడే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అందించిన సలహాలు సూచనలు పాటించాలని కన్నడ భక్తులకు వైద్య సిబ్బంది సూచిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ లు, వరలక్ష్మి మల్లేశ్వరి ఆశా కార్యకర్తలు, శాంతి,జ్యోతి, లింగమ్మ, ముంతాజ్ సువార్తమ్మ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో అభివృద్ధికై సహకరించండి : ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్తః
కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే హాజరయ్యారు. సమావేశంలో కల్లూరు మండలంలోని కొన్ని గ్రామాల్లో ఎంపిటిసిలకు, గ్రామసర్పంచ్‌లకు సఖ్యత కుదరకు గ్రామాల్లో అభివృద్ధి పనులకు అటంకం కలుగుతున్నట్లు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు బహిర్గతం చేశారు. పెద్దటేకూరు ఎంపిటిసి మాట్లాడుతూ చాల గ్రామల్లో గోకులం షెడ్లు లేవని ఎంపిటిసిలకు దాదాపు 18 నెలల వేతనాలు రావడం లేదని అలాగే ఇళ్లు కట్టుకోవాలంటే గ్రామాల్లో ప్రొజిషన్ సర్టిఫికెట్ తహశీల్దార్ ఇవ్వడం లేదని తెలిపారు. ముఖ్యంగా పర్లా గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఇంకా కొన్ని గ్రామాల్లో కూడ నెరవాడ, గోకులపాడు గ్రామాల్లో నీటి సమస్య అధికంగా ఉందని తెలిపారు. హెల్త్‌కు సంబంధించి అడపిల్లల పుట్టుక చాల తగ్గిపోతుందని ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అలాగే ఉలిందకొండ, కొంగనపాడు గ్రామాల్లో ఎక్కువశాతం కుక్కకాటుకు గురవుతున్నారని కుక్కల బెడద ఎక్కువగా ఉందని కుక్కల బెడద తగ్గించాలని డాక్టర్లు తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ రాబోయే కాలంలో చదువులో పలుమార్పులకు నాందిపలుకుతున్నారని పుస్తకాల బరువు తగ్గించడానికి పిల్లలకు కొత్త యూనిఫాం కూడ ఇచ్చేఅవకాశం ఉందని పరా గ్రామంలో స్కూల్ కాంపౌండ్ విషయం ఎమ్మెల్యేకు తెలిపారు. మార్కాపురం రామాంజనేయులు మాట్లాడుతూ టిడిపితోనే చాల అభివృద్ధి జరుగుతుందని వైసీపీలో ఎటువంటి అభివృద్ధి లేదని గ్రామాల్లో వీధిలైట్లు పోయినా పట్టించుకునేవారు లేరని గ్రామాల్లో సీసీ కెమెరాలు తీసుకుపోయారని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికై పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు అన్నిచోట్ల అటంకం లేకుండా జరిగేలా చుస్తున్నామని అంతేకాకుండా నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న గ్రామాల్లో రాబోయే రంజాన్, ఉగాదిలను దృష్టిలో పెట్టుకొని పండుగ సీజన్‌లో వారికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ వారికి ఆదేశించారు. అలాగే తల్లికి వందనం పథకం త్వరలో రాబోతుందని డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజనం స్కూల్‌తో పాటు కళాశాలల్లో కూడ పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఏమైనా పనులు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని అంతేకాకుండా మన గ్రామంలో డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ ఇక్కడ ఫామ్‌ఫండ్స్ గ్రామాల అభివృద్ధికి ఇక్కడే మొదలుపెట్టడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఎంపీడిఓ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో జియోట్యాగ్ ప్రతి ఇంటికి ఉండేలా చేస్తున్నారని ముఖ్యంగా చాలచోట్ల పెన్షన్లు తీసివేశారని తమదృష్టికి వస్తుందని అది సిఎం క్యాంపు అఫీసు నుండే జరుగుతుందని తప్ప ఇక్కడ ఏవరు తీయడం కుదరదని అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాల్లో ట్రైలరింగ్ కావాలనుకునే మహిళలు సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ట్రైనింగ్ తరువాత వారికి సర్టిఫికెట్‌తో పాటు కుట్టుమిషన్ కూడ ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో కల్లూరు మండల ఎంపీపీ శారదా, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపీడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేద ముస్లిం మైనార్టీ మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ

ఆదోని మార్చి 23 ప్రభాతవార్త : పేద ముస్లిం మైనార్టీ మహిళలకు సోషల్ వర్కర్ నూర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేయడం యువతకు స్ఫూర్తి అని డి.ఎస్.పి హేమలత అన్నారు. ఆదివారం పట్టణంలోని బిస్మిల్లా ఫంక్షన్ హాల్ లో 200 మందికి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి హేమలత మాట్లాడుతూ నేటి సమాజంలో యువకులు ప్రజాసేవలో సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని, మనతోపాటు ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగను జరుపుకోవాలన్న సదుద్దేశంతో సోషల్ వర్కర్ నూర్ అహ్మద్ కార్యక్రమాన్ని చేపట్టడం అవినించదగ్గ విషయం అన్నారు. ముస్లిం మైనార్టీ మహిళలు తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించేలా చొరవ చూపి, సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, మహిళలకు ఉపయోగకరమైన శక్తి యాప్పు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం రెండవ పట్టణ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు హుస్సేన్ భాష మాట్లాడుతూ చిన్న వయసులో పెద్ద బాధ్యతగా తీసుకొని ధనవంతులు కూడా చేయలేని విధంగా మంచి మనసుతో తన కష్టార్జితంతో సోషల్ వర్కర్ నూర్ సేవా కార్యక్రమం చేపట్టడం యువతకు ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్దికెరలో ఎన్‌జీవోస్ సేవ చేయగా..

- సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం
- జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాహుల్

మద్దికెర, మార్చి23, ప్రభాతవార్త; జిల్లాలో చివరి సరిహద్దు ప్రాంతమైన మద్దికెరలో దేశ రాజధానితోపాటు వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎన్‌జీవోస్ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ నిర్వహించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో అత్యంత ఉత్తమ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ఆర్థిక చేయూతగా రూ.20 వేలను విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసింది. మద్దికెరలోని పోలీస్‌స్టేషన్‌కు కూత దూరంలో ఉన్న ప్రాజెక్ట్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విషయం తెలుసుకుని ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.5 వేలు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత సిబ్బందిని ప్రభాతవార్త వివరణణకోరగా, ప్రాజెక్టు ముగింపు దశకు వచ్చిందని, మరలా సంవత్సరం విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ రావాలి అంటే రూ.5 వేలు చెల్లించాలి, రూ.5 వేలు తక్కువ చెల్లిస్తే కూడా మీకు మరలా సంవత్సరం స్కాలర్ షిప్ రాదని చెప్పారు. ఇప్పటికే చాలామంది విద్యార్థులు చెల్లించారని, మిగిలిన వారు కూడా చెల్లించాలని తెలిపారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాహుల్‌ని వివరణ కోరగా, అలా వసూలు చేయమని ఎక్కడా లేదు. వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పనులు ఫుల్.. సౌకర్యాలు నిల్

- ఉపాధిహామీ చట్టప్రకారం ప్రతి సంవత్సరం కూలీలకు వంద రోజుల పని దినాలు కల్పించాలి

ఆలూరు రూరల్, మార్చి23, ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం కొత్త పనులు చేపడుతున్నారు. తాత్కాలిక పనులతోపాటు శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ పథకం కింద పనులు చేపట్టి పూర్తి చేస్తున్నారు. ఈ సంవత్సరంలో వంద రోజులు కూలీలకు పనులు కల్పిచేందుకుగాను పథకాన్ని అమలు చేసినప్పటికి సౌకర్యాల కల్పనలో మాత్రం కూటమి ప్రభుత్వంతోపాటు అధికారులు విఫలమవుతున్నారు. అలాగే జాబ్‌కార్డు కలిగిన కూలీలంతా ఉపాధి పనులకు వెలుతుంటారు. చేసిన పనిని యూనిట్స్‌వారిగా లెక్కించి వేతనాలు చెల్లిస్తారు. కాని పనుల వద్ద మాత్రం సౌకర్యాలు కల్పించక పోవడంతో కూలీలకు ఇబ్బందులు తప్పడంలేదు. పనులకు ఉపయోగించే పనిముట్లతోపాటు మంచినీటి బాటిళ్లను కూడా కూలీలే పనుల వద్దకు తీసుకువెళ్లే పరిస్థితి నెలకొంది. కనీసం పనుల వద్ద టెంట్లు కూడా ఏర్పాటు చేయడంలేదు. ఎండ వేడిమికి తట్టుకోలేక పోతున్నామని కూలీలు వాపోతున్నారు. కనీసం మెడికల్ కిట్లు కూడా సరఫరా చేయలేని పరిస్థితి ఉంది. పనుల వద్ద కూలీలు గాయపడితే ప్రథమ చికిత్స నిమిత్తం అందుబాటులో ఉండాల్సిన అయోడిన్ మరియు బ్యాండేజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పలు మాత్రలు అందుబాటులో ఉండడంలేదు. అధికారులు కూడా ఈ విషయంలో పలుమార్లు కూలీలు తెలిపినా కూడా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని కూలీలు వాపోతున్నారు. అయితే దాదాపుగా 1600 మంది కూలీలు మండలంలో పనిచేస్తున్నారని అయితే వీరు ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు పనులు చేస్తున్నారని అయితే గతంలో ఒక్కొక్కరికి రూ.197లు కూలీలు పడుతున్నాయని అయితే ఇప్పుడు ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.300లు కూలీ చెల్లిస్తుండడంతో వాటర్ బాటిల్‌ను కూలీలే తెచ్చుకోవాలని ఏపీవో శ్రీనివాసులు తెలిపారు. అయితే ఏప్రిల్ 1వ తేది నుంచి పనులు మరింత వేగవంతం కానున్నాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టాలో అధికారులు ముందుగానే నిర్ణయించారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు, నీటితొట్టి, పశువుల పాకా, కోళ్ల షెడ్లు, నీటి నిలువ వసతులు, నర్సరీల ఏర్పాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పంట పొలాలకు రహదారుల అనుసంధానం, నీటి గుంటల నిర్మాణం, వన మహోత్సవంలో పండ్ల తోటల పెంపకం, మొక్కల సంరక్షణ చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు. పనులు కూడా ప్రారంభించారు. ఏప్రిల్ 1వ తేది నుంచి కూలీల సంఖ్య పెరగడంతోపాటు పనులు కూడా మరింత వేగవంతం చేయనున్నారు. జాబ్‌కార్డు కలిగిన కూలీలు ఈ పనులు చేసేందుకు అర్హులు. అయితే వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఉపాధి కూలీలకు మాత్రం ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు ఎవరు ముందుకురావడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కంటైనర్ తొలగించాలన్న ఆదేశాలు బేఖాతరు

కర్నూల్ హాస్పిటల్ మార్చ్ 23 ప్రభాతవార్త
కర్నూల్ స్పోర్ట్స్ కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో నిబంధనల కు విరిద్దంగా జిల్లా క్రీడల ఇంఛార్జి అధికారి భూపతి రావు ప్రవర్తన విమర్శలకు తావిస్తోంది, క్రీడా ఇంఛార్జి అధికారి జిల్లా కలెక్టర్ ను తప్పు దోవ పట్టించి నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వక్తిలకు కంటైనర్ స్టేడియంలో ఎర్పాటు చేసుకోనెందకు అనుమతి ఇచ్చాడు, కర్నూల్ స్టేడియం లో పలు క్రీడా సంఘాలు ఉన్నాయి, స్టేడియంలో ఎవరికి రూములు లేవు, ఏ క్రీడా సంఘానికి కానీ , పిఇటి సంఘాలకు, రూములు ఇవ్వకూడదని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ నిబంధనలు ఉన్నాయి, స్టేడియంలో నిర్మాణ లు చేపట్ట రాదని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) యం డి వికాస్ రాజ్ ఆదేశాలు ఇచ్చారు, శాప్ యం డి 23 జిల్లాలో ని స్టేడియంలలో ఎక్కడ నిర్మాణ లు చెప్పట్టారదని ఏ క్రీడా సంఘం కి రూములు ఇవ్వకూడదని నిబంధనలు పంపారు , అవన్నీ తుంగలో తొక్కి ఇప్పటి ఇంఛార్జి క్రీడల అధికారి భూపతి రావు కలెక్టర్ కు వివరించకుండా, అనుమతి ఇచ్చినట్టు తెలుస్తోంది, సదరు క్రీడా సంఘా జిల్లా మంత్రి టి జి భారత్ పేరును వాడుకొని కలెక్టర్ ను తప్పు దోవ పట్టించినట్టు సమాచారం, ఈ తతంగం సదరు జిల్లా మంత్రి కి తెలియకుండా జరిగింది, ప్రస్తుతం క్రీడసంఘం పేరుతో కంటైనర్ ను అడ్డుకోకుండా మంత్రి భారత్ , టీజీ వెంకటేష్ ఫోటో ల తో ఒక ఫ్లెక్సీ కంటైనర్ కు తగిలించారు ప్రస్తుతం సదరు క్రీడా సంఘం స్టేడియంలో రూములు అడిగితే ఇవ్వరని తెలిసి కంటైనర్ డ్రామా కు తేర తీశారు, కంటైనర్ పై సర్వత్రా విమర్శిలు వెల్లువెత్తయి, ఈ విషయం పత్రికల్లో రావడంతో జిల్లా కలెక్టర్ కంటైనర్ ను స్టేడియంలో నుండీ తొలగించాలి అని ఆదేశాలు జారీ చేశారు , షాప్ ఎం డి కూడా కంటైనర్ ను స్టేడియంల నుండీ తొలగించాలి అనిఆదేశాలు జారీ చేశారు క్రీడల అధికారికి మెమో కూడా ఇచ్చారు , ఆయన పై అధికారుల ఆడిశాలు బెఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు, అవినీతి అక్రమాలు, ఫేక్ సర్టిఫికెట్ల దందా నిర్వహిస్తున్న క్రీడా సంఘం నాయకున్ని వెనకేసుకొస్తున్న క్రీడల ఇంఛార్జి అధికారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డి ఎస్ ఏ సిబ్బంది, పలు క్రీడా సంఘాలు, క్రీడాకారులు వాకర్స్ కోరుతున్నారు

వంట గ్యాస్ లీకై ముగ్గురికి తీవ్ర గాయాలు

ఆలూరు రూరల్, మార్చి23, ప్రభాతవార్త;
ఆలూరు మండల పరిధిలోని కురువెల్లి గ్రామంలో ఓ ఇంట్లో వంట గ్యాస్ లీకై ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని రైతులు తెల్లవారుజామున ట్రాక్టర్లల్లో గడ్డివాములు తెచ్చేందుకు అటుగా వెలుతున్న వారికి వంటగ్యాస్ లీకైన వాసన రావడంతో ఇంట్లో నిద్రిస్తున్న గాయత్రి, గురుస్వామి దంపతులను లేపి మీ ఇంట్లో గ్యాస్ లీకైన వాసన వస్తుందని చెప్పి వెళ్లగా నిద్రమత్తులో లేచిన గురుస్వామి అగ్నిపుల్ల వెలిగించడంతో ఒక్కసారిగా పెద్ద శబ్ధం వచ్చిందన్నారు. ఈ ప్రమాదంలో గురుస్వామి దంపతులతోపాటు కోడలుకు తీవ్ర గాయాలు కావడంతో తెల్లవారుజామున బళ్లారిలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడి వైద్యులు ఇక్కడ కాదనడంతో బాధితుల కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఆదోనిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇంటి గోడలు, పై కప్పు కూలిపోడంతో కుటుంబమంతా ఆవేదన చెందారు. ప్రమాదంలో గాయపడిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ తనయుడు గిరిమల్లేష్ గౌడ్ బాధితులు చికిత్స పొందుతున్న ఆదోని మధు ఆసుపత్రికి వెళ్లి బాధితులకు పరామర్శించారు.

కర్నూలు కిమ్స్ కడల్స్‌లో వైద్యులకు వర్క్‌షాప్

- రాయలసీమ వ్యాప్తంగా వచ్చిన 140 మంది వైద్యులు